Andhra Jyothi

Tele report will be soon on Wind power

Date: 17/11/2016 I Edition: Hyderabad I Page: 8 I Source: Bureau I Clip size (cm): W: 11 H: 7

Clip: 1 of 1

పవన విద్యుత్‌పై త్వరలో టెరి నివేదిక

ఈ సంవత్సరం మరో 4,000 మెగావాట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బీటెక్): పవన విద్యుత్ రంగంలోని అవకాశాలు, సమాచారాన్ని రీట్‌కి చెందిన 'ది ఎనర్జీ అండ్ రీసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (టెరి) త్వరలో ఒక నివేదిక విడుదల చేయనుంది. ఇండియన్ విండ్ టర్బైన్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐడబ్ల్యుటిఎంఎ)తో కలిసి, వచ్చే ఏడాది జనవరి నాటికి టెరి ఈ నివేదికను విడుదల చేయనుంది. 2022 నాటికి 60,000 మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి లక్ష్య సాధనపై బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం సందర్భంగా ఐడబ్ల్యుటిఎంఎ సెక్రటరీ జనరల్ డి.వి.గిరి వివరాలుతో మాట్లాడారు. పవన విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఒక్కో రాష్ట్రం ఒక్కో విధానం అమలు చేయడం, టర్బైన్ల రవాణా పరిశ్రమకు అభివృద్ధికి ప్రధాన సమస్యలుగా మారాయన్నారు. తీర ప్రాంత ఖండ మార్గాల ద్వారా టర్బైన్ల, బ్లేడ్ల వంటి భారీ యంత్రాల రవాణా కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. టారిఫ్‌ల నిర్ణయం కోసం అన్ని రాష్ట్రాలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సీఇఆర్‌సి) మార్గదర్శకాలు పాటిస్తే బాగుంటుందని గిరి చెప్పారు.

2022 నాటికి 60,000 మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం సాధించాలంటే ప్రస్తుత విధానాల్లో కొన్ని మార్పులు అవసరమని విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఐడబ్ల్యుటిఎంఎ చైర్మన్ అండ్ సీఇఒ వి సుబ్రమణియన్ అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎటా 10,000 మెగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన యంత్రాలు తయారు చేసే సత్తా ఉన్నా, సరైన ఆర్థిక లేకపోవడంతో ఉత్పత్తి సామర్థ్యంలో 35 శాతానికి మించి ఉపయోగించుకోలేకపోతున్నట్లు చెప్పారు. సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లా పవన విద్యుత్ ప్లాంట్లకూ బిడ్డింగ్ పోల్ విధానం అమలు చేయాలని టెరి డైరెక్టర్ శరీష్ ఎస్ గడ్డే కోరారు.